



మన **భానుపురి**

ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

ఆదివారం 14 జూన్ 2026 | ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం | పేజీలు :- 2





# బాధితులకు భరోసా, భద్రత కల్పించడమే పోలీసుల ప్రథమ కర్తవ్యం





భానుపురి/సూర్యాపేట ఎస్పీ కార్యాలయం

సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ నరసింహ అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి తో కలిసి శనివారం జిల్లా పోలీసు అధికారుల నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని శాంతిభద్రతలు, కేసుల దర్యాప్తు పురోగతిపై సుదీర్ఘంగా సమీక్షించారు. గత నెలలో నమోదైన కేసుల పూర్వాపరాలను నిశితంగా పరిశీలించి, వాటిని త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. బాధితులకు తక్షణ భరోసా, రక్షణ కల్పించడమే పోలీస్ శాఖ ప్రథమ కర్తవ్యమని ఎస్పీ స్పష్టం చేశారు. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలపై పటిష్ట నిఘా ఉంచి నివారించాలని ఆదేశించారు. బాధితుల ఇంటి వద్ద నుండి కేసు నమోదు చేసే విషయంలో అలసత్వం వహించ కూడదని డోర్ స్టెప్ ఎఫ్ఫైర్ పటిష్టంగా అమలుచే యాలని సూచించారు. కేసుల ఛేదనలో శాస్త్ర సాంకేతిక నైపుణ్యాలతో పని చేయాలి, సాక్ష్యాధా రాలను పక్కాగా నమోదు చేయాలి అన్నారు. సాక్షులను చైతన్య పరిచి, నేరస్థులకు త్వరితగతిన శిక్షలు పడేలా కోర్టు అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకోవాలి. ప్రజలు, బాధితుల నుంచి వచ్చే ఫిర్యాదులను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిష్క రించాలి, కేసుల సంఖ్యను తగ్గించేలా పనిచేయాలి. అక్రమ రవాణా, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా క్షేత్రస్థాయిలో పటిష్టమైన చర్యలు చేపట్టాలి. గ్రామాల్లో భద్రతా వలయాలు ఏర్పాటు చేయాలి. నేరాలు జరిగినప్పుడు పక్కా ఆధారాలు లభించేలా సీసీ కెమెరాల వ్యవస్థను బలోపేతం చేయాలి. స్థానిక ప్రజలు, వ్యాపారులు తమ పరిసరాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రోత్సహించాలి అన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ, సైబర్ మోసాల పట్ల జాగ్రత్తలు, మహిళల భద్రత వంటి ముఖ్యాంశాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి అన్నారు. ఈ సమావేశంలో జిల్లాలోని కోదాడ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, డిసిఆర్బి డీఎస్పీ రవి, ఏఆర్ డీఎస్పీ నరసింహ చారి, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూం అలీ, సి. ఐ లు రాజశేఖర్, వెంకటయ్య, నాగేశ్వరరావు, శివ శంకర్, చరమందరాజు, రామకృష్ణ రెడ్డి, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, సైబర్ సెక్యూరిటీ ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ, ఏసీ లు, సిబ్బంది పాల్గొన్నారు.




# ఘనంగా బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు





భానుపురి/సూర్యాపేట టౌన్

మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ జన్మదిన వేడుకలు సూర్యాపేట జిల్లా వ్యాప్తంగా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఉదయం ప్రయాణికులకు, వీధి వ్యాపారులకు, కూలీలకు అల్పాహారం పంపిణీ చేసి అనంతరం వారి నివాసంలో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానుల నడుమ భారీ కేక్ కట్ చేసి.. ఏరియా ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేసి స్థానిక కొత్త బస్టాండ్ ఫ్లైఓవర్ వద్ద అన్నదాన నిర్వహించారు. పలుచోట్ల జరిగిన ఆయా కార్యక్రమాలలో ప్రజా ప్రతినిధులు, ఆయా సంఘాల నాయకులు, బిఆర్ఎస్ శ్రేణులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా హాజరైన వారందరూ మాజీ ఎంపీ, బి.ఆర్.ఎస్.పార్టీ జిల్లా అధ్యక్షులు బడుగుల లింగయ్య యాదవ్ కుమారుడు డాక్టర్ బడుగుల జస్వంత్, సోదరుడు బడుగుల శ్రీనివాస్ ల ద్వారా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి



భానుపురి/ సూర్యాపేట టౌన్

రాబోయే ఐదు రోజుల పాటు సూర్యాపేట జిల్లాలో వర్షాలు, పిడుగులు పడే అవకాశాలు ఉన్నాయని, ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రకటనలో తెలిపారు. ముఖ్యంగా జిల్లాల్లో భారీ వర్షాలు, బలమైన ఈదురు గాలులతో కూడిన ఉరుములు, మెరుపులు సంభవించే అవకాశం ఉన్నందున ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. అంతేకాకుండా గంటకు 40 నుండి 50 కిలోమీటర్ల వేగంతో బలమైన ఈదురు గాలులు, ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం పడవచ్చని పొలాల్లో పనిచేసే రైతులు, కూలీలు ఉరుములు వస్తున్నప్పుడు చెట్ల కింద, విద్యుత్ స్తంభాల కింద ఉండొద్దని సూచించారు. శిథిలావస్థ ఇళ్లలో ఉండేవారు అప్రమత్తంగా ఉండాలని వీలైతే పక్కా భవనాలలో ఆశ్రయం పొందాలని తెలిపారు. వర్షం పడే సమయంలో అత్యవసరమైతే తప్ప ప్రయాణాలు చేయవద్దన్నారు. అధికారులందరూ క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంటూ పరిస్థితిని సమీక్షించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

# తెలంగాణ ఉద్యమకారుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



భానుపురి/సూర్యాపేట టౌన్

ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణత్యాగాలు చేసుకున్న అమరుల కుటుంబాలను ఆదుకోవడంతో పాటు ఉద్యమకారులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని టీయుజేఏసి రాష్ట్ర నాయకురాలు కోతి మాధవి అన్నారు. ఈ నెల 21న నాగర్కర్నూల్ జిల్లా డిండి చింతపల్లిలో తెలంగాణ అమరవీరుల స్మారక స్తూప ఆవిష్కరణ ర్యాలీ బహిరంగసభను విజయవంతం చేయాలని కోరుతూ శనివారం స్థానిక రైతుబజార్ అంబేద్కర్ విగ్రహం వద్ద పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు 1200ల మంది ప్రాణత్యాగాలు చేసుకున్నారని కానీ ఫలాలు కొందరే అనుభవించారన్నారు. ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారుల సమస్యలను గత ప్రభుత్వం పట్టించుకోలేదని ప్రస్తుత ప్రభుత్వం మానిఫెస్టోలో పెట్టి నిర్లక్ష్యం చేస్తుందన్నారు. ఉద్యమకారులకు 250గజాల ఇంటి స్థలంతో పాటు పెన్షన్, ఆరోగ్య కార్డులు అందించి ఆదుకోవాలని కోరారు. ఈ నెల 21న చింతపల్లి డిండిలో తెలంగాణ అమరవీరుల స్థూప ఆవిష్కరణ బహిరంగసభకు ఉద్యమకారులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయుజేఏసి నాయకులు కె.రాజేంద్రప్రసాద్, పిన్నంపల్లి మురళి, నల్లెద రాంరెడ్డి, హజారి గణేష్, లింగిడి నగేష్, నోముల ఉపేందర్, గోనె విజయమ్మ, కోట వనమ్మ, లక్ష్మమ్మ, దండు దేవిక, సుగుణమ్మ, సంతోష్ తదితరులు ఉన్నారు.

# తెలంగాణకు బీజేపీ 12 ఏళ్ల పాలనలో ఒక్క ప్రధాన ప్రాజెక్టు కూడా ఇవ్వలేదు

భానుపురి /సూర్యాపేట టౌన్

కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం 12 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న వేడుకలకు నైతిక హక్కు లేదని తెలంగాణ పర్యటక అభివృద్ధి సంస్థ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి విమర్శించారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం వారి నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మాజీ ప్రధానులు జవహర్‌లాల్ నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ చేసిన సేవలను గుర్తు చేస్తూ నాగార్జునసాగర్, భోజంపాడు ప్రాజెక్టులు, బీహెచ్ఈఎల్, ఐఐటీ వంటి అనేక కీలక సంస్థలను కాంగ్రెస్ ప్రభుత్వాలే ఏర్పాటు చేశాయని అన్నారు. బీజేపీ ఎన్నికల హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని, సంవత్సరానికి కోటి ఉద్యోగాలు ఇస్తామని చెప్పి యువతను మోసం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రాష్ట్రానికి కేంద్రం నుంచి ఒక్క ప్రధాన ప్రాజెక్టు కూడా రాలేదని, మెట్రో రెండో దశ, ఆర్ఆర్ఆర్ వంటి ప్రాజెక్టుల విషయంలో కూడా కేంద్రం సహకరించలేదన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పలుమార్లు ప్రధానమంత్రి, కేంద్ర మంత్రులను కలిసి రాష్ట్ర అవసరాలను వివరించినప్పటికీ సరైన స్పందన రాలేదని చెప్పారు. తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి ఏం సాధించారో చెప్పాలని ప్రశ్నించారు. దేశంలో ప్రజాస్వామ్య విలువలు దెబ్బతింటున్నాయని, ఎన్నికల వ్యవస్థపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయని



పేర్కొన్నారు. గాంధీ, అంబేద్కర్ సిద్ధాంతాలకు విరుద్ధంగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని విమర్శించారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ, రాహుల్ గాంధీ నాయకత్వంలో కేంద్రంలో అధికారంలోకి వస్తుందనే పూర్తి విశ్వాసం ఉందన్నారు. తాను రాష్ట్ర పర్యాటక సంస్థ చైర్మన్‌గా దాదాపు రెండు సంవత్సరాల 23 నెలలు పూర్తి చేసుకున్నానని తెలిపారు. సూర్యాపేట అభివృద్ధికి పర్యాటక శాఖ ద్వారా పలు కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. ట్యాంక్ బండ్ డెవలప్మెంట్ కోసం 5 కోట్ల రూపాయలు, ఉర్లుగొండ డెవలప్మెంట్ కోసం రెండున్నర కోట్లు, సద్దల చెరువు ప్రాంత అభివృద్ధికి సుమారు రూ.14 కోట్లతో పార్కు అభివృద్ధి పనులు చేపడుతున్నామని, దండు మైసమ్మ దేవాలయ అభివృద్ధికి కోసం రెండున్నర కోట్ల రూపాయల నిధులు, గిరిజనుల ఆరాధ్య దైవమైన చాంపులాల్ ఆలయ ఫంక్షన్ హాల్ కోసం కోటి 50 లక్షల రూపాయలు, అర్వపల్లి లక్ష్మీనరసింహస్వామి టెంపుల్ కోసం 60 లక్షల రూపాయలు, ఆత్మకూర్ (ఎస్) పురాతన దేవాలయం కోసం త్వరలో 60 లక్షల నిధులు త్వరలో రాబోతున్నాయని వెల్లడించారు. రాబోయే రోజుల్లో మరిన్ని నిధులు తెచ్చి సూర్యాపేట అభివృద్ధి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ షఫీ ఉల్లా, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు వల్దస్ దేవేందర్, నేరెళ్ల మధు, మెగ్య తండ సర్పంచ్ భూక్య రాజు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యాన శాఖ కమిషనర్ ను కలసిన అధికారులు

భానుపురి /సూర్యాపేట టౌన్



రాష్ట్ర ఉద్యాన పట్టు పరిశ్రమ కమిషనర్ ఎం డి యాస్మిన్ బాషా ను సూర్యాపేట జిల్లా ఉద్యాన అధికారి తీగల నాగయ్య ఆధ్వర్యంలో అ శాఖ జిల్లా సిబ్బంది మర్యాద పూర్వకంగా కలిశారు. శనివారం నల్లగొండ పట్టణంలో జరిగిన బత్తాయి రైతుల సమావేశానికి విచ్చేసిన కమిషనర్ ను శాలువా తో సత్కరించి బోకే అందజేశారు. ఈ సందర్భంగా ఆమే మాట్లాడుతూ ఈ సంవత్సరం సూర్యాపేట జిల్లా కు ప్రభుత్వం ఇచ్చిన ఆయిల్ పామ్ సాగు లక్ష్యం పూరిచేయాలన్నారు. టీ జి ఆయిల్ ఫెడ్ సంస్థ ను సమానవ్యం చేసుకొని జిల్లాలో ఆయిల్ పామ్ సాగు ను ప్రోత్సాహించాలని కోరారు. ఉద్యాన శాఖ పథకాలు క్షేత్ర స్థాయిలో తీసుకు వెళ్లి రైతులు రాయితి లు సద్వినియోగం చేసుకొని పంట మార్పిడి చేయనుకునేలా కృషి చేయాలనీ అన్నారు.కమిషనర్ ను కలసిన వారిలో జిల్లా లోని ఉద్యాన అధికారులు కట్ట స్వాతి, ఎల్ ప్రదీప్తి, పి అనిత, వి. ప్రమిత, విస్తరణ అధికారులు రంగు ముత్యం రాజు, కట్టాగూరి రాము, వంగూరి అనిల్, అంకతి ప్రభాకర్, తదితరులు ఉన్నారు.

# నూతన కార్యవర్గ ఎన్నిక



భానుపురి/సూర్యాపేట టౌన్

పంచాయతీ కార్యదర్శుల ఫెడరేషన్ జిల్లా నూతన కార్యవర్గ ఎన్నికను శనివారం పట్టణంలోని పద్మశాలి భవనంలో చేపట్టారు. జిల్లా అధ్యక్షులు గొగుల నాగరాజు, కార్యదర్శి కొప్పుల బక్కయ్య, ఉపాధ్యక్షులు ఎన్ గంగరాజు, నరేందర్ రెడ్డి, మహిళా విభాగం అధ్యక్షురాలు శేరిక, సంయుక్త కార్యదర్శులు రావుల నరేందర్, గుగులోతు రమేష్, సింగం శ్రీధర్, జేషన్ రాజ్, నిర్వహణ కార్యదర్శులు ఎస్ కె సోందు, నెహ్రూ, కోశాధికారి సంతోష్, మీడియా కన్వీనర్ మధు, సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కృషి చేస్తానని, సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని పేర్కొన్నారు. తన ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గౌరవ సలహాదారులు మామిడి స్వాతి, గౌరవ అధ్యక్షులు డి నవీన్ రెడ్డి, డివిజనల్ అధ్యక్షులు బి అశోక్ సూర్యాపేట, కార్తీక్ రెడ్డి కోదాడ, చింత సురేష్ తుంగతుర్తి, సైదా నాయక్, కొనకంచి అశోక్, వనం నరేష్ , హుజూర్నగర్ తదితరులు పాల్గొన్నారు.

# లింగయ్య యాదవ్ పుట్టిన రోజు సందర్భంగా ప్రత్యేక పూజలు

భానుపురి/సూర్యాపేట టౌన్



మాజీ రాజ్యసభ సభ్యులు, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బడుగుల లింగయ్య యాదవ్ కు ఆయురారోగ్యాలు కలగాలని ప్రత్యేక పూజలు చేసినట్టు 41 వ వార్డు బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ డిల్లీ పావని ఉపేందర్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా కేంద్రం శ్రీ కనకదుర్గమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ పావని ఉపేందర్ మాట్లాడుతూ, బడుగుల లింగయ్య యాదవ్ ప్రజాసేవకు అంకితభావంతో పనిచేస్తూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్న నాయకుడని కొనియాడారు. ఆయనకు ఆయురారోగ్యాలు, దీర్ఘాయుష్షు ప్రసాదించాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు.జిల్లా అభివృద్ధి, ప్రజా సంక్షేమం కోసం బడుగుల లింగయ్య యాదవ్ మరింత సేవ చేసేలా భగవంతుడు ఆశీర్వదించాలని ఆకాంక్షించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# సూర్యాపేటలో టీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు

భానుపురి/సూర్యాపేట టౌన్



జిల్లా కేంద్రంలో శనివారం తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, కార్యదర్శి ముషం హరిప్రసాద్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు ఆధ్వర్యంలో టీజీ 24 జిల్లా స్టాఫర్ జే.జంపయ్య(జేపీ), పలువురు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు టీడబ్ల్యూజేఎఫ్ లో చేరగా, వారికి యూనియన్ సభ్యత్వం రసీదులు అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ,ఎన్నో ఏండ్లుగా జర్నలిస్టుల సమస్యలు పరిష్కారానికి నోచుకోక, కనీస వేతనం లేక అరకొర జీతాలతో కాలం వెళ్లదీస్తున్న జర్నలిస్టులు ఇకపై సమస్యల పరిష్కారానికి సమిష్టి పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై ప్రభుత్వాలు కంటితుడుపు చర్యగా చర్యలు చేపట్టడమే తప్ప జర్నలిస్టులకు, వారి కుటుంబాలకు ఎలాంటి భరోసా ఇవ్వలేక పోతున్నాయన్నారు. జర్నలిస్టులకు ప్రభుత్వం ఇండ్లు, ఇళ్ల స్థలాలు కేటాయించాలని, అదేవిధంగా అర్హులైన జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో అక్రిడిటేషన్ కార్డులు, హెల్త్ కార్డుల మంజూరు చేయాలని కోరారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధులుగా ఉంటున్న వర్కింగ్ జర్నలిస్టులపై చిన్న చూపు తగదని అన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించని పక్షంలో జిల్లా వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని వారు పేర్కొన్నారు.

# 27 వేల స్కూళ్లను 4 వేలకు కుదింపు సరికాదు

భానుపురి /సూర్యాపేట టౌన్




పాఠశాలల సంఖ్యను 27,000 నుండి 4,000కు తగ్గించే ప్రభుత్వ నిర్ణయం సరైనది కాదని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బండారు శ్రీనివాస్ అన్నారు. సూర్యాపేట జిల్లా కార్యాలయంలో బండారు శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఆఫీస్ బేర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాఠశాలలు తిరిగి ప్రారంభమయ్యే నేపథ్యంలో విద్యార్థులకు అన్ని టైటిల్స్ పుస్తకాలు, రెండు జతల యూనిఫాంలను వెంటనే అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.జనాభా గణన విధుల్లో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ వెంటనే ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న డీఏలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీ నివేదికను తెప్పించి 50 శాతం ఫిట్మెంట్‌తో అమలు చేయాలన్నారు. సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, సీపీఎస్‌ను రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలని స్పష్టం చేశారు.ఉమ్మడి సర్వీస్ రూల్స్ రూపొందించి, జిల్లా విద్యాశాఖాధికారి, మండల విద్యాధికారి ఖాళీ పోస్టులను శాశ్వత ప్రాతిపదికన భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పుప్పాల వీరన్న, జిల్లా కార్యదర్శి ఎలిపెద్ది సుధాకర్ రెడ్డి, జానయ్య, నల్ల చంద్రారెడ్డి, పోతురాజు నర్సయ్య, పుప్పాల రవికుమార్, పోలిశెట్టి శ్రీనివాస్, చట్ల శంకర్, తన్నీరు రమేష్, కోడెపాక మల్లిఖార్జున్, ఏనిగ నర్సిరెడ్డి, దీకొండ మహేష్, పూసపల్లి వెంకయ్య, పూసపల్లి మల్లయ్య, గంగాధర సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సంతోషి మాత దేవాలయంలో పార్వతీ పరమేశ్వరుల కళ్యాణం























**-అధిక జ్యేష్ఠ మాస సందర్భంగా వివిధ రకాల తో 33 శాల్తీలతో వాయనాలు**

భానుపురి /సూర్యాపేట కల్చరల్

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని శ్రీ సంతోషిమాత దేవాలయంలో శనివారం మాస శివరాత్రి సందర్భంగా పార్వతీ పరమేశ్వరుల కళ్యాణాన్ని దేవాలయ ప్రధాన అర్చకులు శివరామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో శాస్త్రక్తంగా ఘనంగా నిర్వహించారు. అధిక జ్యేష్ఠ మాసాన్ని పురస్కరించుకొని సుమారు వంద రకాలతో 33 శాల్తీలతో మహిళలు పెద్ద ఎత్తున వాయనాలు తీసుకువచ్చి అమ్మవారికి సమర్పించారు. ఈ సందర్భంగా సామూహిక లలితా సహస్రనామ పారాయణ అని నిర్వహించి, అమ్మవారిని కీర్తిస్తూ పాటలు పాడారు. శ్రీ సంతోషి మాత అమ్మవారు భక్తులను చల్లంగా చూడాలని కోరుతూ ముడుపులు చెల్లించి, ఒడిబియ్యం పోశారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.అనంతరం అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్యక్షులు నూక వెంకటేశం గుప్తా, అధ్యక్షులు బ్రాహ్మణపల్లి మురళీధర్, ప్రధాన కార్యదర్శి పబ్బ ప్రకాశరావు, కోశాధికారి కొత్త మల్లికార్జున్, కన్వీనర్ బోనగిరి విజయకుమార్, ఉపాధ్యక్షులు సోమ శ్రీశైలం, బెలిదే అశోక్, దేవరశెట్టి సోమయ్య, తాళ్లపల్లి రామయ్య, మహంకాళి ఉపేందర్, కమిటీ సభ్యులు కక్కిరేణి పద్మ, కర్నాటి సూర్య కళ, కొల్లూరు రత్నమాల, నూక ముత్యాలమ్మ, బ్రాహ్మణపల్లి నాగమణి, మహంకాళి కవిత దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.